తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
26 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :



# నువ్వుత్త కొండ
# నేను బంగారు కొండ

## నా కబ్జాలు నిరూపించకపోతే నీ సంగతి చూస్తా..

- న్యాయపరంగా చర్యలు తీసుకుంటా.. కబర్దార్
- అత్తాపూర్ ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి ఫైర్






**రాజేంద్రనగర్, ఏప్రిల్ 25 (జనంసాక్షి)**
చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి తరపున ప్రచారానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అత్తాపూర్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిపై ఫైరయ్యారు. 'కొండా నువ్వు ఉత్త కొండవే.. నేను మాత్రం చేవెళ్ల ప్రజలకు బంగారుకొండను' అంటూ ఎద్దేవా చేశారు. ఎంపీగా ఐదేండ్ల నుంచి అందరికీ తలలో నాలుకలాగా ఉన్నానని, పెండ్లికెళ్లా, చావుకెళ్లా.. అందరికోసం నా ఇంటి తలుపులు బార్లా తెరిచానని చెప్పారు. నువ్వు మాత్రం అపాయింట్‌మెంట్ ఉంటేనే రావాలంటూ ఆదేశాలిచ్చావని గుర్తుచేశారు. భూ కబ్జాలు చేశానని అడ్డగోలుగా మాట్లాడుతున్నవ్.. ఒక్క ఆధారమైనా చూపించావా? నాపై ఒక్క కేసైనా నమోదైందా? సోషల్ మీడియాలో నీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నవ్.. ఇదే గడ్డపై నుంచి సవాల్ విసురుతున్నా.. నీకు దమ్ముంటే నువ్వు చేసిన ఆరోపణలు నిరూపించు.. ఎక్కడ చర్చించటానికైనా సిద్ధం.. నిరూపించలేకపోతే నీ సంగతి చూస్తా. న్యాయపరంగా చర్యలు తీసుకుంటా... ఖబర్దార్ అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

### రంజిత్ రెడ్డిని లక్ష మెజారిటీతో గెలిపించాలి : సీఎం రేవంత్ రెడ్డి

చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి రంజిత్ రెడ్డిని ఇక్కడ ప్రజలు లక్ష మెజారిటీతో గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సౌమ్యుడు, అన్నీ తెలిసిన వాడు, అందరికీ మంచి చేసే రంజిత్ రెడ్డి. అందుకే ఆయనను మా పార్టీలోకి తీసుకొని టికెట్ ఇచ్చామని వెల్లడించారు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఉండవని, అందుకే కమలం పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. హస్తం గుర్తుకే ఓటేసి రిజర్వేషన్లు కాపాడుకోవాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ ఏర్పడి వందేళ్లు అవుతున్న సందర్భంగా కాషాయ పార్టీ ఈ నిర్ణయం తీసుకోబోతోందని ఆయన ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీకి అధిక సీట్లిస్తే రాజ్యాంగాన్ని మార్చి, దళిత, గిరిజనులు, మైనార్టీలకు రిజర్వేషన్లు లేకుండా చేయనుందని హెచ్చరించారు.

## అనసూయ దశదినకర్మ నివాళులర్పించిన మంత్రులు, ప్రముఖులు



**ఎల్బీనగర్, ఏప్రిల్ 25 (జనం సాక్షి)**
అనసూయ దశదినకర్మ కార్యక్రమం గురువారం మధ్యాహ్నం పెద్ద అంబర్పేటలోని తారా కన్వెన్షన్ లో జరిగినది. పలువురు ప్రముఖులు హాజరై అనసూయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి,దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ,షాద్నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి, మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ,బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, మేడ్చల్ డిసిసి అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, గీత కార్మిక కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఉప్పల్, మలక్పేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు పరమేశ్వర్ రెడ్డి, అక్బర్, టిపిసిసి ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భాజపా గిరిజన మోర్చా అధ్యక్షుడిగా ప్రశాంత్ నాయక్ ఎన్నిక



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 25 (జనం సాక్షి) :**
భాజపా రాజేంద్రనగర్ డివిజన్ గిరిజన మోర్చా అధ్యక్షులుగా బుద్వేల్ ప్రాంతానికి చెందిన ప్రశాంత్ నాయక్‌నీ గురువారం రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు జి. బాబురావు సీనియర్ భాజపా నాయకులతో కలిసి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ నాయక్ మాట్లాడుతూ పార్టీ నాకు అప్పగించిన ఈ బాధ్యతను బాధ్యతాయుతంగా నడుచుకుంటూ సీనియర్ జూనియర్ నాయకుల ను కలుపుకొని పార్టీకి వన్నె తెస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్ , రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ ,జిల్లా కార్యవర్గ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్, హరి కిషన్, సురేందర్, గుంటి రాజ్ కుమార్ క్రాంతి కుమార్, రాకేష్ గౌడ్, రాఘవేంద్ర చారి, యాద య్య, గోపాల్, పవన్, సందీప్ హర్షిత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఓటర్లకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి



**బషీరాబాద్,ఏప్రిల్ 25 (జనం సాక్షి)**
వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో గురువారం రోజున బూత్ వైస్ అన్ని ఏర్పాట్లు చేయాలని బిఎల్ఓ, ఆశా వర్కర్లు,వివిధ పార్టీ నాయకులతో తహశీల్దార్ వై.వెంకటేష్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం లో తహశీల్దార్ వై.వెంకటేష్ మాట్లాడుతూ మండల పరిధిలో 47 బూతులు ఉన్నాయని,మండలంలో మొత్తం 39,720 ఓటర్లు ఉన్నారని ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్పులు అందేలా చూడాలని, ఓటర్లకు త్రాగునీరు సౌకర్యం,ఎమర్జెన్సీ కిట్టు,అందుబాటులో ఉండే విధంముగా బిఎల్ఓ,ఆశా వర్కర్లను ఆదేశించారు. అదేవిధంగా వివిధ పార్టీ నాయకులు సహకరించా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ టి.వెంకటయ్య,ఆర్.ఐ రాకేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సిములు గౌడ్,ఎంపీటీసీల కోరం అధ్యక్షులు వడ్డే శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మన్ రావు,పవన్ ఠాగూర్,నరేష్ చౌహన్,బిఆర్ఎస్ నాయకులు భాను,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్‌షోకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**శంషాబాద్, ఏప్రిల్ 25 (జనంసాక్షి )**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షోకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు. శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ ముదిరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోటేశ్వర గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని డైరీ ఫార్మ్ నుంచి అత్తాపూర్ వరకు రోడ్ షోకు బయలుదేరి వెళ్ళారు. మాజీ ఎంపీపీ చెక్కలు ఎల్లయ్య మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ ప్రభంజనం వీస్తుందన్నారు ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుంది, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పది నుంచి 14 సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి మూడు నెలలు గడుస్తున్న సామాన్యుని గుర్తించి అనేక సంక్షేమ పథకాలను అందించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేశాం, 500 కి గ్యాస్ సిలిండర్ని అందిస్తాం. గృహజ్యోతి 200 యూనిట్లు ఉచితంగా పేదలకు విద్యుత్ని అందిస్తున్నామన్నారు.



తెలంగాణలో ప్రజలకు ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే పది సంవత్సరాలు అధికారంలో ఉండబోతుందన్నారు. రాబోయే రోజులు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు చేరుస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీ, మాజీ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్, సురేష్ నాయక్, ప్రవీణ్ యాదవ్, లీడర్ జింగయ్య , మహేందర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ





- **మలేరియా రహిత సమాజం ప్రజల భాగస్వామ్యంతోనే సుసాధ్యం..**
- **దోమల వృద్ధి చెందకుండా వారంలో ఒకరోజు ఫ్రైడే, డ్రై డే నిర్వహిద్దాం..**

**కాప్రా, ఏప్రిల్ 25 (జనంసాక్షి) :**

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం కాప్రా సర్కిల్ పరిధిలో అవగాహన ర్యాలీ అండ్ నిర్వహించారు. కాప్రా సర్కిల్ కార్యాలయం నుండి ఈసీఐఎల్ కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు రీజనల్ డైరెక్టర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అనురాధ మాట్లాడుతూ.. మలేరియాను ఎదుర్కోవడానికి, నిర్మూలించడానికి తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు, వారంలో ఒకరోజు ఫ్రై డే-డ్రై డే, నిర్వహిస్తూ దోమలు వృద్ధి చెందకుండా చేద్దాం అని తెలిపారు. దోమకాటు-ఆరోగ్యానికి చేటు, మంచినీటి పాత్రల పై మూతలు పెట్టదాం-దోమలు ఆవాసాలుగా మారకుండా చేద్దాం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొందాం - ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడం తోపాటు పలు వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఇంటింటా దోమలు లార్వా సర్వే చేసి, దోమల నివారణకు తగు సూచనలు, సలహాలు సూచిస్తూ లార్వా ఉన్న తోట్టెలు, డ్రమ్ములు, పూల కుండీలు నుండి నీటిలో పెరిగే ఏడీస్ దోమ వలన డెంగ్యూ వ్యాధి వ్యాపిస్తుందని సూచిస్తూ మంచినీటి పాత్రల పై మూతలు తప్పకుండా పెట్టుకోవాలని కాప్రా సర్కిల్ అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ రమేష్ సూచించారు. ఈసందర్భంగా పలువురు మలేరియా సిబ్బంది మాట్లాడుతూ.. మలేరియా రహిత సమాజం ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని, ప్రజలందురు చొరవతో ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని దోమలు వృద్ధి చెందకుండా చేయడం-లార్వా నిర్మూలనకు క్రియాశీల పాత్ర పోషించాలని మలేరియా సిబ్బంది పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మలేరియా నివారణలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తృత సేవలు అందిస్తుండడం అభినందనీయమని అనురాధ అన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిసి ముకుంద రెడ్డి, సర్కిల్ ఏఎమ్ హెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, సూపర్వైజర్ లు, పరమేష్, నరేందర్ రెడ్డి, కనకరాజు, నరసింహా గౌడ్, తదితరులతోపాటు 5 యూనిట్ ల మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత వేసవి సైన్స్ శిక్షణ శిబిరం ప్రారంభం

**కాప్రా, ఏప్రిల్ 25 (జనంసాక్షి)**



జన విజ్ఞాన వేదిక మల్కాజ్గిరి, కీసర మండల కమిటీ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని శ్రీ మేధా విద్యా మందిర్ హైస్కూల్లో గురువారం ఉచిత వేసవి సైన్ శిక్షణ శిబిరాన్ని రాష్ట్ర నాయకులు ఆనంద్ కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు టి శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మే నాలుగో తేదీ వరకు ఈ వేసవి ఉచిత సైన్స్ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తుందని, ఈ శిబిరంలో విద్యార్థులందరూ ఆడుతూ పాడుతూ మన చుట్టూ దొరికే వస్తువులతో చిన్న చిన్న ప్రయోగాలు చేస్తూ ఇష్ట పూర్తిగా విద్య ఎలా అభ్యసించవచ్చు తెలియజేస్తామని వారన్నారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ లో కోశాధికారి జెన్నీ మాట్లాడుతూ.. జన విజ్ఞాన వేదిక కప్రా, మల్కాజ్గిరి, కీసర మండల కమిటీలు ఈ సమ్మర్ క్యాంపు నిర్వహించడం సంతోషంగా ఉందని జిల్లా వ్యాప్తంగా ఐదు వేసవి సైన్స్ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, నేడు విద్యా వ్యవస్థ బట్టి విధానానికి అలవాటైందని ఈ విధానాన్ని స్వస్తి పలికాల్సిన అవసరాన్ని గుర్తించి జన విజ్ఞాన వేదిక విద్యార్థులు స్వతహాగా తమ పరిసర ప్రాంతాల్లో దొరికే వస్తువులతో అనేక రకాల ప్రయోగాలు చేస్తూ విద్యని నేర్చుకోవచ్చో ఈ వేసవి శిక్షణ శిబిరం నేర్పిస్తుందని, ఈ పది రోజులపాటు ఇంట్రెస్టింగ్ సైన్స్, ఫన్ మ్యాథమెటిక్స్, ఆస్ట్రానికి, సైన్స్ ప్రయోగాలు, ఓరిగామి, మీట్ ద సైంటిస్ట్, ఆర్ట్ అండ్ డ్రాయింగ్ వంటి అనేక విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని తెలియజేశారు. ఈ క్యాంపు ని ఈసీఐఎల్, కమలానగర్, కుషాయిగూడ, కాప్రా, ఏఎస్ రావు నగర్ ప్రాంతాల్లోని విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు శివప్రసాద్, కరుణాకర్ రెడ్డి, సోమయాచారి, శివ శంకర్ రెడ్డి, తాహిర్, పాఠశాల ఇంచార్జ్ మాధవి లు పాల్గొన్నారు.

## సమాజంలో...ఓటు హక్కు వజ్రాయుధంలాంటిది

**కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి**

జవహర్ నగర్, ఏప్రిల్ 25, జనం సాక్షి : సమాజంలో ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ తహశీల్దార్ మీటింగ్ హాల్లో కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఎల్ఎలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ ఓటింగ్ శాతం పెరిగేలా కృషి చేయాలని సూచించారు. బీఎల్వోలు ఇంటింటికి తిరుగుతూ ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయాలని, పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తాజ్మెహన్రెడ్డి, డిప్యూటీతహశీల్దార్ భాస్కర్ రెడ్డి , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, బీఎల్వోలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





# కాంగ్రెస్ అభ్యర్థి ఎంపీ రజిత్ రెడ్డికి బైక్ ర్యాలీ

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 25(జనం సాక్షి) :**

చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఎంపీ రజిత్ రెడ్డికి మద్దతుగా గురువారం రాత్రి హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ రోడ్ షోకి మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్ ఆధ్వర్యంలో మణికొండ నుండి తరలిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు, కార్యకర్తలు. రోడ్ షోలో భాగంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ ప్రెసిడెంట్ తస్లీమా అయుబిమహమ్మద్ యాసిన్ అయుబి అధ్వర్యంలోలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ తో డైరీ ఫార్మ్ వరకు చేరుకొని విజయవంతం చేశారు.

## మొయినాబాద్‌లో బీసి సామాజిక సమ్మేళనం విజయవంతం చేయండి

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 25(జనం సాక్షి) :**



ఈనెల 27న మొయినాబాద్‌లో జరగ బోయే బీసి సామాజిక సమ్మేళనానికి రాజేంద్రనగర్ అసెంబ్లీలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమ్మేళనానికి భారీగా తరలిరావాలని జిల్లా అధ్యక్షుడు దుద్యాల లక్ష్మీనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడికే రాజు, కొమురయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాడం సుధాకర్, అసెంబ్లీ కో కన్వీనర్ మహలింగం గౌడ్. జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. వాసు, జిల్లా సెక్రెటరీ లేరుట్ల జగన్, సంతుగౌడ్, ఏం. రమేష్, బి. సిద్దేశ్వర్, అనురాధ, బీబీనగర్, మోహన్ మల్లేష్ చారి, విజయరావత్, శ్రీరామ్ పాల్గొన్నారు.

## బూర నర్సయ్య గౌడ్ పర్యటన

# విజయవంతం చేయండి తాండ్ర రవీందర్

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్25 (జనంసాక్షి) :**



పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా నేడు యాచారం యాచారం మండలం లో భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పర్యటించనున్నట్లు బిజెపి యాచారం మండలం అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఓ ప్రకటనలో తెలిపారు ఉదయం 10 గంటలకు మొండి గౌరెల్లి గ్రామం లో ప్రారంభం అయ్యి నల్ల వెల్లి, మాల్, తక్కళ్లపల్లి, మేడిపల్లి నందివన పర్తి, చింతుళ్ళ, చౌదరిపల్లి గ్రామాలనుండి సాగి యాచారం లో ముగుస్తుందని కావున బిజెపి సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజి ప్రజాప్రతినిధులు, బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల బాద్యులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులతో కూడిన కమిటీ ఖచ్చితంగా పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ కుమారుడు తలారి భరత్

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్25 (జనంసాక్షి)**



యాచారం మండలం యాచారం గ్రామంలోని ఒక ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ తలారి యాదగిరి బాలమణి ల కుమారుడు తలారి భరత్ నిన్న విడుదలైన సీనియర్ ఇంటర్ ఫలితాల్లో మంచి మార్కులతో పాస్ కావడంతో భరత్ ను వారి తల్లిదండ్రు లను గ్రామ పెద్దలు ప్రభుత్వ ఉపాధ్యాయుడు పూజరి రమేశ అభినందించడం జరిగింది. హయత్ నగర్ లోని నారాయణ జూనియర్ కళాశాలలో చదువుతున్న తలారి భరత్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 911లో పాస్ అయి అందరి చేత అభినందనలు పొందారు. వారి తల్లిదండ్రులు తలారి యాదగిరి బాలమణి లు ప్రవేట్ స్కూల్ బస్ డ్రైవర్ గా పని చేసుకుంటూ పండ్లు కాయలు అమ్ముతూ కష్టపడి తమ బిడ్డను చదివించి మంచి మార్కులతో పాస్ అయినందుకు వారు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.. భరత్ మీడియా తో మాట్లాడుతూ భవిష్యత్ ఇంజనీర్ ని అయ్యి దేశానికి మరియు సమాజానికి సేవలు అందిస్తానని అన్నాడు..

# ఫిక్స్‌డ్ డిపాజిట్లను ప్రారంభించిన శ్రీరామ్ ఫైనాన్స్

**ఖైరతాబాద్, 25 ఏప్రిల్ (జనం సాక్షి) :** దేశంలోని అతిపెద్ద ఎన్ బీఎఫ్సీలలో ఒకటైన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్(ఎస్ఎఫ్ఎల్) డిజిటల్-ఓన్లీ ఫిక్స్‌డ్ డిపా జిట్(ఎఫ్డీ) పథకాన్ని అందిస్తోందని శ్రీరామ్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఉమేష్ రేవంకర్ గురువా రం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పే ర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ గ్రూప్ క్రమం తప్పకుండా వినూత్న ఆర్థిక ఉత్పత్తులను ప్రవేశపెడుతోందన్నారు. భారతదేశం యొక్క డిజి టల్ ఉద్యమం సరైన వేగంతో పరిపక్వం చెందు తోందని తాము గట్టిగా నమ్ముతున్నామని అన్నా రు. యువ పెట్టుబడిదారులు డిజిటల్-అవగాహన కలిగి ఉన్నారన్నారు. సాంప్రదాయ ఉత్పత్తులలో పెట్టుబడి పెట్టడానికి సాంప్రదాయేతర మార్గాలను అన్వేషించడానికి ఆసక్తిని కలిగి ఉన్నారని తెలిపా రు. తమ కొత్త డిజిటల్-మాత్రమే ఆఫర్‌లతో, డిజి టల్ ఇండియా ఉద్యమాన్ని వేగవంతం చేయాలని, డిపాజిటర్లు తమ సంపదను అనుకూలమైన మా ర్గాల ద్వారా వృద్ధి చేసుకునేలా చేయాలని అను కుంటున్నట్లు చెప్పారు. దీన్ని శ్రీరామ్ వన్ యాప్, వారి వెబ్‌సైట్ www.shriramfinance.in లో పొందవచ్చన్నారు.

# ప్రచార రథం.. నీలంకు బ్రహ్మరథం



## దారి పొడవునా నీరాజనం.. ఘన స్వాగతం పలికిన స్థానికులు

మెదక్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి నీలం మదన్నకు వెల్దుర్తి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. దారి పొడవునా ఆయనకు నీరాజనం పలికారు. బొమ్మారం, కోప్పులపల్లి, నెల్లూరు నుంచి వెల్దుర్తి వరకు నీలం మధు ప్రచార రథంతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ మండల నాయకులు, ముఖ్యులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ప్రచార రథం నుంచి నీలం మధు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

పటాన్‌చెరు/మెదక్/నర్సాపూర్ (జనంసాక్షి)



ర్యాలీలో భారీ ఎత్తున పాల్గొన్న ప్రజలు..

డప్పు కళాకారుల ఆటాపాటా

మహిళల సయ్యాట..

## నన్ను ఆశీర్వదించి.. ఇందిరమ్మ రుణం తీర్చుకోండి



ఈ పార్లమెంటు ఎన్నికలలో తనను ఆశీర్వదించి, మెదక్ గడ్డకు ప్రాతినిధ్యం వహించిన ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ రుణం తీర్చుకోవాలని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మాసాయిపేటలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో నీలం మధు ముదిరాజ్ మాట్లాడారు. మెదక్ ప్రాంతానికి ఇందిరమ్మ కుటుంబం చేసిన సేవ ఎనలేనిదని పేర్కొన్నారు. ఇందిరా ఆయం లోనే మెదక్ జిల్లా ప్రాంతానికి పరిశ్రమలు, కంపెనీలను తీసుకొచ్చి చాలా వరకు ఉపాధి అవకాశాలు కల్పించాలని గుర్తు చేశారు. అలాగే, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ద్వారానే సాధ్యమైందని పేర్కొన్నారు. బీసీ బిడ్డగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానానికి ఈ సందర్భంగా నీలం మధు కృతజ్ఞతలు తెలిపారు. తనను భారీ మెజారిటీతో గెలిపించి, సేవ చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు.

## రాజీనామాకు రెడీ ఉండు హరీశ్‌రావు..



మాజీ మంత్రి హరీష్ రావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు రెడీగా ఉండాలని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాత్రి కౌడిపల్లి కూరగాయల మార్కెట్ మార్కెట్ సెంటర్‌లో మెదక్ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, నర్సాపూర్ మహిళ ఇన్చార్జి సుజాత సత్యం, సుహాసినిలతో కలిసి నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నీలం మధు ముదిరాజ్ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15లోగా రైతుల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ ఏడుపాయల వనదుర్గ దేవత, మెదక్ చర్చి సాక్షిగా ప్రమాణం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కచ్చితంగా పంద్రాగస్టు లోపే రైతుల రుణమాఫీ చేయడం జరుగుతుందని, మాజీ మంత్రి హరీష్ రావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని మామ అల్లుళ్లు కొడుకు మాట్లాడుతున్నారని కెసిఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చిందన్న విషయాన్ని ఒక్కసారి గుర్తు చేసుకోవాలన్నారు. తెలంగాణ ఏర్పాటు తోనే కెసిఆర్ సీఎం అయ్యారని, హరీష్ రావు కేటీఆర్ లకు మంత్రి పదవులు దక్కాయని గుర్తుంచుకోవాలన్నారు. అలాగే కాంగ్రెస్ హయాంలోనే రైతులకు అసైన్డ్ భూములు, ఇంటి స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు.

# ఆలిండియా జేఈఈ మెయిన్స్ 2024లో రెసొనెన్స్ అద్భుత ఫలితాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 25 (జనంసాక్షి):** రెసొనెన్స్ జూనియర్ కళాశాలలు, హైదరాబాద్‌బీ విధ్యార్థులు అద్భుతమైన ప్రదర్శనతో ఆల్ ఇండియా జేఈఈ మెయిన్స్ 2024లో చరిత్ర సృష్టించారు. రెసొనెన్స్ అనేది ఐఐటి, ఎన్ఐటి, ఎన్ఇఐటి, మెడికల్ ప్రవేశ పరీక్షలలో అగ్రశ్రేణి ర్యాంకర్లను తయారు చేయడంలో రెసొనెన్స్ జాతీయస్థాయిలో ప్రసిద్ధి చెందిన ప్రీమియర్ ఇన్‌స్టిట్యూట్. హైదరాబాద్‌లోని రెసొనెన్స్ జూనియర్ కాలేజీలకు చెందిన ఐదుగురు విద్యార్థులు పరీక్షలో 100 పర్సంటైల్ మరియు మూడు వందల ముప్పై ఆరు మంది 99 పర్సంటైల్ కంటే ఎక్కువ మార్కులు సాధించారు. మాదాపూర్‌లోని రెసొనెన్స్ జూనియర్ కళాశాలలో రెసొనెన్స్ హైదరాబాద్ కేంద్రాల డైరెక్టర్ శ్రీ పూర్ణచంద్రరావు ఉపాధ్యాయులతో పాటు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, భారతదేశ వ్యాప్తంగా ఇటీవల జరిగిన జేఈఈ పరీక్షలో రెసొనెన్స్, హైదరాబాద్ అద్భుతమైన ఫలితాలు సాధించిందన్నారు. భారతదేశం నలుమూలల నుండి 5912 మంది రెసొనెన్స్ విద్యార్థులు అడ్వాన్స్‌డ్ పరీక్ష రాయడానికి అర్హులు కాగా మరియు ఒక్క హైదరాబాద్ నుండి 750 మంది విద్యార్థులు అడ్వాన్స్ పరీక్ష రాయడానికి అర్హత సాధించారు. 59 మంది విద్యార్థులు 99% మరియు అంతకంటే ఎక్కువ సాధించారు. ఇది రెసొనెన్స్, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు ఒక అఖండ విజయం అని అన్నారు.



